

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 133 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 13, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# మానసిక వేదనే.. ప్రాణం తీసింది !





## మూల్యాంకణమే బాల లక్ష్య ప్రాణం పోవడానికి కారణమైంది!

మధ్యతరగతి ప్రాణాలు మసకబారుతున్నాయి

మార్కుల్లో తప్పిదాలు విద్యార్థిని ప్రాణానికి దారి తీసింది

ఫలితాలు విడుదలైన గంటలోపే ఉరివేసుకున్న బాల లక్ష్య

ఇంటర్ విద్యలో ఫెయిల్ అవుతున్న విద్యార్థులు ప్రాణం తీసుకుంటున్నారు

ఒకటి,రెండు మార్కులతో ఫెయిల్ చేయడం ఆనవాయితా !

తమ కూతురుని కావాలనే ఇలాచేశారు బాల లక్ష్య తల్లిదండ్రులు

మార్కుల తేడాలో పక్కవాళ్ళతో పోల్చుకొని జీవితాలు కోల్పోతున్నారు

పాస్ అవ్వడం ఫెయిల్ అవ్వడం పెద్దగా లెక్కకు వచ్చేది కాదు

ఇంటర్ విద్య భవిష్యత్తును నిర్ధారించలేదు : డాక్టర్ బరిగెల శివ




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

లక్షల్లో ఫీజులు అక్కరకురాని చదువులు విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన మనోవేదనను వ్యక్తపరిచారు.ఆదివారం ఉదయం 11 గంటలకు విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫెయిలైన విద్యార్థులు ధైర్యాన్ని కోల్పోకూడదని మానసిక ఆలోచనలు పెట్టుకొని ప్రాణాలు పోగొట్టుకునే అఘాయిత్యాలకు పాల్పడదని గుర్తు చేశారు.ఇంటర్ విద్య అనేది సాధారణమైన విద్యగా గుర్తింపబడుతుందని భవిష్యత్తు లక్ష్యాలను నిర్ధారించడంలో పెద్దగా ఉపయోగంలోనికి రాదన్నది ఇంటర్ విద్యార్థులు పసిగట్టాలన్నారు. జూనియర్ విద్యార్థులు పక్క విద్యార్థులతో పోటీ తత్వాన్ని పెంచుకొని ఉత్తీర్ణతలో వచ్చిన మార్కుల్లోని వ్యత్యాసాన్ని పరిగణలోకి తీసుకొని తీవ్రంగా ఆలోచనలు పెట్టుకుంటూ మానసిక వేదనలకు గురవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తీవ్రంగా బాధపడ్డారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బూరన్ పల్లి గ్రామానికి చెందిన బాల కుమారస్వామి లత కుమార్తె బాల లక్ష్య ఇంటర్ ఫలితాలలో మ్యాథమెటిక్స్ 1బి మూల్యాంకనంలో విద్యార్థిని బాల లక్ష్య రాసిన జవాబు పత్రాలకు 17 మార్కులు రావడం బాధాకరంగా భావించి బలవంతంగా ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లిదండ్రులు తెలపడం ఎంతో

- మిగతా 2లో..

| | |
|---|---|
| Hall Ticket No | 2662105027 |
| Total | 376 |
| Name | BALA LAKSHYA |
| Result / Grade | FAIL |

| Subject | Marks |
|---|---|
| ENGLISH | 75 - P |
| SANSKRIT | 99 - P |
| MATHEMATICS IA | 50 - P |
| MATHEMATICS IB | 17 - F |
| PHYSICS | 60 - P |
| CHEMISTRY | 55 - P |
| ENGLISH PRACTICALS | 20 - P |



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముఖ్య గమనిక. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు, 2026 మే/జూన్ కు సంబంధించిన టైమ్‌టేబుల్‌ను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు (TGBIE) విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సులకు చెందిన ఫస్టియర్, సెకండియర్ విద్యార్థుల కోసం ఈ షెడ్యూల్‌ను ప్రకటించింది. - హైదరాబాద్, జై భీమ్ న్యూస్

2



## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల..

అమ్మాయిలదే హవా!



2

## ఏప్రిల్ 22 వరకు భగభగే..

6

తెలంగాణకు వాతావరణ శాఖ హెచ్చరిక

## వేగం కన్నా ప్రాణం ముఖ్యం : డీజీపీ బి. శివధర్ రెడ్డి

రామగుండంలో నూతన పోలీస్ నివాస భవనాల ప్రారంభం

6






## నిజం నిర్వీర్యం అబద్ధం ఆదర్శం

కీచకుని చేతిలో కీలక ఆధారాలు

అధికారం మదంతో చట్టాలను న్యాయస్థానాలను అతిక్రమిస్తున్నదేవరు

యూజీసి రిజెక్ట్ చేసిన నివేదికతో సస్పెన్షన్ ఆర్డర్ ఎలా సాధ్యమైంది

కోర్టును ఆశ్రయించిన విధానంలో ఏముంది రిజిస్ట్రార్ ఏం చేశాడు

చాలా చాకచక్యంగా తప్పించుకుంటున్నాం అనుకుంటున్నారు

శ్రీవిద్య కేసులో కనీసం ఇద్దరు కేయూ అధికారులు జైలు చిప్పకూడు తినక మారరు

ఎవనికి వాడే గొప్ప అనుకుంటున్నారు

వీసీ గమనించకుంటే విశ్వవిద్యాలయం మనగడ నశించినట్లే

రిజిస్ట్రార్ మెయిల్ సీక్రెట్ ఆధారాలు కీచకుడు ఎలా నడిపిస్తున్నాడు

క్రైమ్ నెంబర్ 40/2026 తేది16/03/2026 సీనియర్ విద్యార్థినీలలో ఎవరిపై కేసు నమోదు చేయబడినది !

3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కాళోజీ కళాక్షేత్రంలో 'అరైవ్ అలైవ్' ప్రారంభం

**రోడ్డు భద్రతపై అవగాహనకు భారీ కార్యక్రమం**



**హన్మకొండ, 12 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం నేడు (సోమవారం) ప్రారంభం కానుంది. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారదతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లను డీసీపీ సెంట్రల్ జోన్ ధార కవిత, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు నరసింహారావు, సత్యనారాయణ తదితరులు ఆదివారం స్వయంగా పర్యవేక్షించారు. కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టారు. ఏప్రిల్ 13 నుంచి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఈ "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయనున్నారు. సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, సాధారణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందేలా ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించారు. ప్రతి రోజు వివిధ అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ప్రసంగాలు నిర్వహించి ట్రాఫిక్ నిబంధనల పాటింపు, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ అవసరం, వేగ నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు చైతన్యం కల్పించనున్నారు. ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని అధికారులు కోరుతున్నారు. రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా హనుమకొండ నగరంలో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగి, ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కలెక్టరేట్‌లో ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం

**ములుగు, 12 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**




ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ (సోమవారం) ప్రజావాణి - – గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఐటీడీఏ ఏటూరు నాగారం వద్ద నిర్వహించే గిరివాణి కార్యక్రమాన్ని ఈసారి ప్రత్యేకంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అలాగే, జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై ప్రజల వినతులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**గాయపడిన యువ క్రీడాకారుడు సాయి కృష్ణకు ఆర్థిక సహాయం**

**పెద్దమ్మగడ్డ / జై భీమ్ న్యూస్ :**



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పెద్దమ్మగడ్డకు చెందిన యువకుడు, ప్రతిభావంతుడైన బాడీ బిల్డింగ్ & వెయిట్ లిఫ్టర్ పి. సాయి కృష్ణ ప్రస్తుతం చికిత్స పొందుతూ జీవన పోరాటం చేస్తున్నాడు. క్రీడల పట్ల అతనికి ఉన్న అంకితభావం, కష్టపడే స్వభావం ఎంతో మందికి ప్రేరణగా నిలిచింది. అలాంటి యువ క్రీడాకారుడు ప్రమాదానికి గురవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ క్లిష్ట సమయంలో అతని కుటుంబానికి అండగా నిలుస్తూ, మానవత్వాన్ని చాటుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుకు రావడం ఆదర్శంగా నిలిచింది. బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు, పార్టీ యువజన నాయకులు రంజిత్ రెడ్డి 4వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ తరఫున రూ. 25,000 (ఇరువై ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సాయి కృష్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సహాయం కేవలం ఆర్థిక పరమైనదే కాదు, కష్టాల్లో ఉన్న ఒక కుటుంబానికి ధైర్యం నింపే మానవీయ స్పర్శగా నిలిచింది. "మీరు ఒంటరిగా లేరు" అనే భావనను కలిగిస్తూ ఈ చర్య ప్రతి ఒక్కరి మనసును కదిలించింది. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ పార్టీ అధ్యక్షులు డా. కంజర్ల మనోజ్ కుమార్, సీనియర్ నాయకులు పేర్ల మనోహర్, మెదరి ప్రదీప్, బోడ దశరథ్, బొట్ల కుమార్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారు సాయి కృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి కృష్ణ ఆరోగ్యం క్రమంగా మెరుగుపడాలని, తిరిగి తన క్రీడా జీవితంలో ముందుకు సాగాలని స్థానికులు, మిత్రులు, క్రీడాభిమానులు ప్రార్థిస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో సమాజం ఒక్కటిగా నిలిస్తేనే బాధలో ఉన్న వారికి నిజమైన బలం లభిస్తుంది.

# మానసిక వేదనే ప్రాణం తీసింది

మొదటి పేజీ తరువాయి

బాధను మిగిలించిందని తెలిపారు.ఒక్కగానొక్క కూతురు చిన్ననాటి నుండి గారాల ముద్దుగా పెంచుకొని పెద్దవాడైన కుమారునికి ఇవ్వలేని ప్రేమానురాగాలను పంచుతూ ఉన్నతమైన చదువును అందించడం కోసం శ్రీ చైతన్య లాంటి ఉత్తమమైన కళాశాలలో ఇంటర్ విద్య కోసం అడ్మిషన్ తీసుకొని మెరిట్ స్థాయిలో చదివించినప్పటికిని బాల లక్ష్య ఫెయిల్ అవ్వడం తల్లి తండ్రులు తన అన్నయ్య అభిషేక్ తో పాటు సొంత మేనమామగా మేము కూడా జీర్ణించుకోలేకపోతున్నామని బాధ వ్యక్తం చేశారు.చదువులో ఎంతో మెరిట్ ను ప్రదర్శించే బాల లక్ష్య ఉన్నపాటుగా ఒక్క పేపర్లో మూడు మార్కులతో ఫెయిల్ అవ్వడం అనేది అసంభవంగా భావించాల్సి ఉంటుందన్నారు.పేపర్ మూల్యాంకన నిర్లక్ష్యమా,సాంకేతిక లోపమా తెలియదు గానీ బాల లక్ష్య చావుకు అదే కారణాలుగా పేర్కొనాల్సి వస్తుందన్నారు.ఒక నిర్లక్ష్యపు పేపర్ మూల్యాంకనానికి పసిబిడ్డ ఉడివేసుకుని చనిపోవడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు.మెరిట్ విద్యార్థులకు ఎందుకిలా తక్కువ మార్కులు వేసారంటూ నిలదీశారు.మార్కులే విద్యార్థుల మానసిక వేదనలకు దారితీస్తున్నప్పుడు మూల్యాంకనంలో నిర్లక్ష్యం అలసత్వం వహించడం సరైనదేనా అంటూ సూటిగా అడిగారు.మూల్యాంకనమే ప్రాణం తీసిందా అంటే పూర్తిగా అదే కారణమని చెప్పగలమన్నారు.ఇంగ్లీషులో 95 మార్కులు,సాంస్క్రిట్ లో 99 మార్కులు,మ్యాథమెటిక్స్1ఎ లో 50 మార్కులు,మ్యాథమెటిక్స్ 1బి లో 17 మార్కులు,ఫిజిక్స్లో 60 మార్కులు కెమిస్ట్రీలో 55 మార్కులు,సాధించి మెరిట్ స్థానంలో ఉత్తీర్ణత పొందాల్సిన మా మేనకోడలు మూడు మార్కులతో మ్యాథమెటిక్స్1బి పేపర్లో ఉత్తీర్ణత సాధించలేనంత వెనుకబాటుతనాన్ని ప్రదర్శించే ఆస్కారమే లేదని బలంగా చెప్పారు.ఒకవైపు ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ ఇంటర్ విద్యా వ్యవస్థను పరుగులు పెట్టిస్తూ కఠినంగా వ్యవహరిస్తూ విద్యాబలోపేతానికి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తూ ఉంటే మరోపక్క అధికారుల నిర్లక్ష్యం,అధికారుల అలసత్వం స్పష్టంగా కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందన్నారు.నా మేనకోడలు చనిపోవడానికి ముమ్మాటికి పేపర్ దిద్దిన సారుదే బాధ్యత వహించాల్సి ఉంటుందంటూ హెచ్చరించారు.ఎంతో కష్టపడి తార్నాకలో శ్రీ చైతన్య కళాశాలలో చదివించుకుంటూ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని కుటుంబ సభ్యులముగా ఎంతో కష్టపడ్డామని అంతలోపే నా మేనకోడలు మూడు మార్కులతో ఫెయిల్ అవ్వడం మానసిక వేదనను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకోవడం బలవంతపు మరణంగా భావిస్తున్నామన్నారు.మరోవైపు తమ కూతురిని కావాలనే ఫెయిల్ చేశారని బాలే లక్ష్య తల్లిదండ్రులు వాపోతున్నారని తెలిపారు.నా చేతిలో పెరిగిన నా మేనకోడలు మా అక్క బావలతో ఎంతో అన్యోన్యంగా ఉన్నప్పటికి సమాజంలో జరుగుతున్న సమస్యల పట్ల నన్నే ఎక్కువ అడిగేదని ఎంతో ఆక్టివ్ గా ఉండటమే కాకుండా ధైర్యవంతురాలిగా నిలబడేదని అలాంటి నా మేనకోడలు మూడు మార్కులతో ఫెయిల్ అవడం తట్టుకోలేక మరణించడం బాధగా ఉందన్నారు.లక్షలాదిమంది విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరైనరని వాళ్ళందరికీ ముందస్తుగానే మూల్యాంకన జరిగించడం కోసం ఇంటర్ బోర్డు కార్యాలయం పేపర్ వాల్యుయేషన్ కొరకు క్యాంపు కార్యాలయాలు సిద్ధపరచారని ముందస్తుగానే అధ్యాపకులకు శిక్షణలు అందించారని అవన్నీ జరిగినప్పటికిని ఇలాంటి లోపాలు రేకెత్తబడడానికి ప్రధాన కారణం మూల్యాంకనం చేసిన అధ్యాపకులదే తప్పుగా భావించాల్సి ఉంటుందన్నారు.పేపర్ మూల్యాంకనం తదనంతరం స్క్రూటీని అవార్డింగ్ లిస్ట్ సిద్ధపాటు తదనంతరం కంప్యూటర్ మార్కులతో ఫలితాలు విడుదల చేయడం సజావుగా సాగుతున్న సందర్భాల్లో కొన్ని చోట్ల సాంకేతిక లోపాలతో మరికొన్ని చోట్ల పేపర్ మూల్యాంకన లోపాలతో విద్యార్థులను ఫెయిల్ చేయడం జరుగుతుండగా ముక్కుపచ్చలారని విద్యార్థిని విద్యార్థులు వాళ్లు చేయని తప్పులకు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని అలాంటి విద్యార్థిని విద్యార్థులను కోల్పోతున్న తల్లిదండ్రులకు మానసిక క్షోభను మానసిక వేదనను ప్రాణాంతక బాధలను జీవితాంతం అనుభవించేలా చేస్తుందని దాని మూల్యం ఎవరు చెల్లించుకోవాల్సి వస్తుందో ఎప్పుడు చెల్లించుకోవాల్సి వస్తుందో అలాంటి నిర్లక్ష్యం ధోరణిని వహిస్తున్న మూల్యాంకన అధ్యాపకులను గుర్తించేది ఎప్పుడో తెలియదు కానీ చిన్న చిన్న లోపాలు ప్రాణాలు తీసుకునే స్థితికి దిగజారుస్తున్నాయని ఈ విధంగా తల్లిదండ్రులకు నాలాంటి మేనమామలకు మానసిక క్షోభను మిగిల్చేలా చేస్తున్నాయని నా మేనకోడలు లాంటి పరిస్థితి మరి ఎవరికి రావద్దని కోరుకుంటున్నాను అన్నారు.పేపర్ మూల్యాంకనంలో జరిగిన విధానంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కు విన్నవిస్తున్నట్లు తెలిపారు.జరిగిన లోపం ఏదైనప్పటికిని పోయిన ప్రాణం తిరిగి రాలేదనేది వాస్తవమైనప్పటికిని జూనియర్ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలు ఆడకూడదని అది మా కుటుంబమైన ఇతరుల కుటుంబమైన విద్యార్థుల ప్రాణాలు బలిగొనేంతగా తప్పులకు పాల్పడవద్దని మరొకసారి హెచ్చరించారు.అధికారుల నిర్లక్ష్యం అధికారుల అసమర్థత మాలాంటి కుటుంబీకులను ఒక్కసారిగా ఎలాంటి ఇబ్బందుల్లోనికి నెట్టివేస్తుందో గుర్తించాలని హెచ్చరించారు.ప్రతిసారి లక్షలాదిమందిలో ఇలాంటి చిన్న చిన్న లోపాలు జరగడం సహజమంటూ తప్పించుకుంటున్న అధికారులు ప్రతి సంవత్సరం మూల్యాంకనంలో జరుగుతున్న తప్పులను,దొర్లుతున్న సాంకేతిక లోపాలను సవరణ చేసుకోవడంలో మాత్రం ఆసక్తి కనపరచడం లేదని దానికి నైతిక బాధ్యత ఎవరు వహించాల్సి వస్తుందో అధికారికంగా తెలియజేయాల్సి వుందన్నారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన అధికారులు అధికార యంత్రాంగాలు ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే ఎలా అంటూ సూటిగా అడిగారు.కొన్ని సందర్భాల్లో ముఖాలు చూసుకుంటూ,కుటుంబ నేపథ్యాలను చూసుకుంటూ కళాశాలలపై కక్ష సాధింపులకు పాల్పడుతూ కావాల్సిన ఉత్తీర్ణతను నిజాయితీగా రావలసిన ఫలితాలను ఇవ్వకుండా చాలా చోట్ల ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా రాష్ట్రవ్యాప్తంగా పలు విమర్శలు ఉంటున్నప్పటికిని ఇంత పెద్ద ఇంటర్ విద్య బోర్డులో సాధారణమైన లోపాలు జరగడం సహజమని భావిస్తున్న అధికారులు అలాంటి లోపాలు విద్యార్థుల ప్రాణాలకు దారి తీస్తున్నాయని ఎందుకు పసిగట్టలేకపోతున్నారంటూ గుర్తు చేశారు.ఎవరిదైనా కుటుంబమే అంటూ నా మేనకోడలు బాల లక్ష్య ఆత్మహత్య కేవలం మూడు మార్కులతో ఫెయిల్ అవడం అనే మానసిక వేదనను తట్టుకోలేక బలవంతంగా ఉరివేసుకొని చనిపోయిందని దానికి ప్రధాన లోపాలను వెలికి తీసి తప్పకుండా చర్యలకు పూనుకుంటామని హెచ్చరించారు.



# ఏటీఎంలలో పెట్టాల్సిన రూ.1.20 కోట్లతో కస్టోడియన్లు జంప్!




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఏటీఎంలలో డబ్బులు నింపాల్సిన కస్టోడియన్లు ఏకంగా రూ.1.20 కోట్లను స్వాహా చేసి పరారయ్యారు. సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే 'సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ లిమిటెడ్' అనే సంస్థ నిర్వహించిన అంతర్గత ఆడిటింగ్‌లో ఈ భారీ మోసం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. సీఎంఎస్ సంస్థ వివిధ బ్యాంకుల ఏటీఎంలలో నగదు నింపే కాంట్రాక్టును నిర్వహిస్తోంది. ఇటీవల ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 31 ఏటీఎంలలో సంస్థ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 8 ఏటీఎంలలో నగదు తక్కువగా ఉండటంతో అధికారులు కంగుతిన్నారు. మొత్తం రూ. 1,20,98,500 తేడా ఉన్నట్టు గుర్తించారు. ఈ 8 ఏటీఎంల బాధ్యతలు చూస్తున్న ఇద్దరు కస్టోడియన్లపైనే సంస్థ యాజమాన్యం అనుమానం వ్యక్తం చేస్తోంది. గత కొన్ని రోజులుగా వారు విధులకు హాజరుకాకపోవడం, వారి ఫోన్లు స్విచ్చాఫ్ చేసి ఉండటంతో వారే ఈ సొమ్మును కాజేసి ఉంటారని భావిస్తున్నారు. నిందితులు ఒకేసారి కాకుండా, విడతల వారీగా నగదును పక్కదారి పట్టించి ఉంటారని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. సంస్థ బ్రాంచ్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఏటీఎం కేంద్రాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# వికారాబాద్ జిల్లా నాసాన్‌పల్లి చెరువులో ఇద్దరు వ్యక్తుల మృతి

**వికారాబాద్, జై భీమ్ న్యూస్**

వికారాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చేపల వేటకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులు చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన కోట్‌పల్లి మండలం పరిధిలోని నాసాన్‌పల్లి చెరువులో జరిగింది. మృతులను అదే మండలం బర్వాద్ గ్రామానికి చెందిన చాకలి మల్లయ్య, దోమ పాండుగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే... మల్లయ్య, పాండు ఇద్దరూ 10వ తేదీన నాసాన్‌పల్లి చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లారు. అయితే, తిరిగి రాకపోవడంతో ఆందోళన మొదలైంది. ఇంతలో చెరువులో రెండు మృతదేహాలు కనిపించడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. వారి మృతిపై గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు పంట పొలాలకు నీటిని తరలించేందుకు చెరువులో విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేశారని, వాటి నుంచి విద్యుత్ ప్రవహించి షాక్‌కు గురై ఇద్దరూ మరణించి ఉండొచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



O/o. Secretary,
Telangana Board of
Intermediate Education,
Vidya Bhavan, Hyderabad.

File No: TGBIE-EXM/ETT/1/2024-EXAMS-II-TGBIE Date: 12-04-2026.

**PRESS RELEASE**

The following is the proposed tentative Time-Table for 1st & 2nd year intermediate students of both General & Vocational streams, to appear for Intermediate Public Advanced Supplementary Examinations, May/June 2026.

**Tentative TIME-TABLE for IPASE May/June 2026**

(a) The **Practical Examinations** will be conducted from **22-05-2026** (Friday) to **25-05-2026** (Monday) in two sessions i.e., Forenoon Session from 9:00 A.M. to 12:00 Noon and Afternoon Session from 2:00 P.M. to 5:00 P.M. (4 days)

(b) on **26-05-2026** (Tuesday)
1). The **English Practical Examination** for 1st year students from 10:00 A.M onwards & 2nd year students from 2:00 P.M. onwards.
2). The **Ethics and Human Values Examination** will be conducted from 10:00 A.M. to 1:00 P.M (Only for ELIGIBLE/APPLICABLE students)

(c) The **Environmental Education Examination** will be conducted on **28-05-2026** (Thursday) from 10:00 A.M. to 1:00 P.M.

**INTERMEDIATE PUBLIC ADVANCED SUPPLEMENTARY EXAMINATIONS, MAY/JUNE 2026**
**THEORY EXAMINATIONS**

| DATE (Day) | 1st year Examinations [Forenoon Session] Time: 9:00 A.M. to 12:00 Noon | DATE (Day) | 2nd year Examinations [Afternoon Session] Time: 2:30 P.M. to 5:30 P.M. |
|---|---|---|---|
| 13-05-2026 (Wednesday) | PART-II: 2nd LANGUAGE PAPER-I | 13-05-2026 (Wednesday) | PART-II: 2nd LANGUAGE PAPER-II |
| 14-05-2026 (Thursday) | PART-I: ENGLISH PAPER-I | 14-05-2026 (Thursday) | PART-I: ENGLISH PAPER-II |
| 15-05-2026 (Friday) | PART-III: MATHEMATICS PAPER-IA BOTANY PAPER-I POLITICAL SCIENCE PAPER-I | 15-05-2026 (Friday) | PART-III: MATHEMATICS PAPER-IIA BOTANY PAPER-II POLITICAL SCIENCE PAPER-II |
| 16-05-2026 (Saturday) | MATHEMATICS PAPER-IB ZOOLOGY PAPER-I HISTORY PAPER-I | 16-05-2026 (Saturday) | MATHEMATICS PAPER-IIB ZOOLOGY PAPER-II HISTORY PAPER-II |
| 18-05-2026 (Monday) | PHYSICS PAPER-I ECONOMICS PAPER-I | 18-05-2026 (Monday) | PHYSICS PAPER-II ECONOMICS PAPER-II |
| 19-05-2026 (Tuesday) | CHEMISTRY PAPER-I COMMERCE PAPER-I | 19-05-2026 (Tuesday) | CHEMISTRY PAPER-II COMMERCE PAPER-II |
| 20-05-2026 (Wednesday) | PUBLIC ADMINISTRATION PAPER-I BRIDGE COURSE MATHS PAPER-I (FOR Bi.P.C. STUDENTS) | 20-05-2026 (Wednesday) | PUBLIC ADMINISTRATION PAPER-II BRIDGE COURSE MATHS PAPER-II (FOR Bi.P.C. STUDENTS) |
| 21-05-2026 (Thursday) | MODERN LANGUAGE PAPER-I GEOGRAPHY PAPER-I | 21-05-2026 (Thursday) | MODERN LANGUAGE PAPER-II GEOGRAPHY PAPER-II |

**NOTE:** The above dates are applicable to Intermediate Vocational Courses Examinations also. However, the Vocational courses Time-Table will be issued separately.

(Issued under the orders of the Secretary, TGBIE)

12/04/2026
for SECRETARY

Note: This is not an Advertisement item.

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముఖ్య గమనిక. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు, 2026 మే/జూన్ కు సంబంధించిన టైమ్‌టేబుల్‌ను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు (ం+దీ×జు) విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సులకు చెందిన ఫస్టియర్, సెకండియర్ విద్యార్థుల కోసం ఈ షెడ్యూల్‌ను ప్రకటించింది. థియరీ పరీక్షలు మే 13వ తేదీ నుంచి ప్రారంభమై మే 21వ తేదీన ముగుస్తాయి. ఫస్టియర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలను మే 22 నుంచి 25 వరకు రెండు సెషన్లలో (ఉదయం 9-12, మధ్యాహ్నం 2-5) నిర్వహిస్తారు. మే 26న ఇంగ్లీష్ ప్రాక్టికల్, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు, మే 28న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జరగనుంది.

**థియరీ పరీక్షల పూర్తి షెడ్యూల్:**

మే 13 (బుధవారం): సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1 (ఫస్టియర్); సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 (సెకండియర్)

మే 14 (గురువారం): ఇంగ్లీష్ పేపర్-1 (ఫస్టియర్); ఇంగ్లీష్ పేపర్-2 (సెకండియర్)

మే 15 (శుక్రవారం): మ్యాథ్స్-1ూ, బోటనీ-1, పొలిటికల్ సైన్స్-1 (ఫస్టియర్); మ్యాథ్స్-2ూ, బోటనీ-2, పొలిటికల్ సైన్స్-2 (సెకండియర్)

మే 16 (శనివారం): మ్యాథ్స్-1దీ, జువాలజీ-1, హిస్టరీ-1 (ఫస్టియర్); మ్యాథ్స్-2దీ, జువాలజీ-2, హిస్టరీ-2 (సెకండియర్)

మే 18 (సోమవారం): ఫిజిక్స్-1, ఎకనామిక్స్-1 (ఫస్టియర్); ఫిజిక్స్-2, ఎకనామిక్స్-2 (సెకండియర్)

మే 19 (మంగళవారం): కెమిస్ట్రీ-1, కామర్స్-1 (ఫస్టియర్); కెమిస్ట్రీ-2, కామర్స్-2 (సెకండియర్)

మే 20 (బుధవారం): పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్స్-1 (ఫస్టియర్); పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-2, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్స్-2 (సెకండియర్)

మే 21 (గురువారం): మోడరన్ లాంగ్వేజ్-1, జాగ్రఫీ-1 (ఫస్టియర్); మోడరన్ లాంగ్వేజ్-2, జాగ్రఫీ-2 (సెకండియర్)

ఈ తేదీలు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు కూడా వర్తిస్తాయని, అయితే వారికి సంబంధించిన పూర్తి టైమ్‌టేబుల్‌ను ప్రత్యేకంగా విడుదల చేస్తామని బోర్డు కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

# నిజం నిర్వీర్యం అబద్ధం ఆదర్శం

**కీచకుని చేతిలో కీలక ఆధారాలు**
**అధికారం మదంతో చట్టాలను న్యాయస్థానాలను అతిక్రమిస్తున్నదేవరు**
**యూజీసి రిజెక్ట్ చేసిన నివేదికతో సస్పెన్షన్ ఆర్డర్ ఎలా సాధ్యమైంది**
**కోర్టును ఆశ్రయించిన విధానంలో ఏముంది రిజిస్ట్రార్ ఏం చేశాడు**
**చాలా చాకచక్యంగా తప్పించుకుంటున్నాం అనుకుంటున్నారు**
**శ్రీవిద్య కేసులో కనీసం ఇద్దరు కేయూ అధికారులు జైలు చిప్పకూడు తినక మానరు**
**ఎవనికి వాడే గొప్ప అనుకుంటున్నారు**
**వీసీ గమనించకుంటే విశ్వవిద్యాలయం మనగడ నశించినట్లే**
**రిజిస్ట్రార్ మెయిల్ సీక్రెట్ ఆధారాలు కీచకుడు ఎలా నడిపిస్తున్నాడు**
**క్రైమ్ నెంబర్ 40/2026 తేది16/03/2026 సీనియర్ విద్యార్థినీలలో ఎవరిపై కేసు నమోదు చేయబడినది !**




హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

కంటతడి పెట్టించిన శ్రీవిద్య మరణం కన్నీటి బాధలతో రాజకీయాలకు పాల్పడడం కేయూ పాలనాధికారులకు కొత్తేమి కాదనేదిగా తెలియవస్తున్నప్పటికి కనపడని అవకాశవాద రాజకీయాలు ఆడడంలో మాత్రం కేయూలో ఇద్దరు వ్యక్తులు అందజేసిన పాత్రధారులుగా అధికార పదవులను ఉపయోగించుకొని తీవ్రమైన రాజకీయాలు చేస్తున్నారన్నది శ్రీవిద్య ఆత్మహత్య చేసుకున్న విధానంపై కాకతీయ విశ్వవిద్యాలయం అధికారులైన రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఆంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, కీచక మహాశయుడు కేసు పురోగతిని రోజుకో మలుపు తిప్పుతూ విశ్వవిద్యాలయాన్నే కాకుండా బాహ్య సమాజాన్ని చట్టాన్ని న్యాయస్థానాన్ని తప్పుతోవ పట్టించడం చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేపడుతుండడం దానివల్ల విశ్వవిద్యాలయ సమాజం మనోభావాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.కేయూ రిజిస్ట్రార్ అధికారికంగా నియమించిన కమిటీ కేయూ ఆర్డర్ 311/ ఏ2/కేయూ/2026 తేదీ17/03/2026 కేయూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య తాళ్లపెల్లి మనోహర్ అధ్యక్షతన జరిగిన విచారణ కమిటీ నివేదిక తేదీ 23/03/2026 విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కు సమర్పించగా తేదీ04/04/2026 విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కార్యాలయం ఆర్డర్ నెంబర్ 349/ఏ2/కేయూ/2026 నాడు ఆరుగురు సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేస్తూ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ కు అర్డర్స్ మంజూరు చేసినప్పటికే యూనివర్సిటీ కమిటీ రిపోర్ట్ రిజెక్ట్ అంటూ ఆచార్య తాళ్లపెల్లి మనోహర్ నివేదికను యూజీసి అంగీకరించలేదని అప్పటికే అజ్ఞాత వ్యక్తి రూపంలో యూజీసీకి మెయిల్ అందాయని దానిద్వారా ఆంటీ రాగింగ్ కమిటీతో విచారణ జరిపించి నివేదిక పంపించాలని రిజిస్ట్రార్ మెయిల్ కు యూజీసి మెయిల్ పంపడం వరకు బానే ఉంది గాని మెయిల్ పంపిన అజ్ఞాత వ్యక్తి ఎవరు ఇప్పటివరకు యూనివర్సిటీ అధికారులు బయట పెట్టకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది అదంతా కీచకుడే చేసి వాడి ప్రమేయం నడిపించుకోవడం కోసం కమిటీ వేయించుకున్నట్లుగా యూనివర్సిటీలో పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా కాకతీయ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ మెయిల్ అనేది అత్యంత రహస్యంగా అత్యంత గోప్యంగా అత్యంత విలువతో కూడుకొనినదై ఉంటుండగా యూజీసీ నుండి యూనివర్సిటీ రిజిస్ట్రార్ మెయిల్ కు వచ్చినటువంటి అంత గొప్ప రహస్యపు సమాచారం కీచకునికి ఎలా తెలిసింది రెండవ తారీకు దానిని కీచకుడు ఒక పత్రికలో ఎలా ప్రచురించాడు దానికి రిజిస్ట్రార్ స్వయంగా "స్పాట్గా వాయిస్ "ఇ".......స్తూ తను వేసిన కమిటీ యూజీసీ వద్దన్నదని ఆంటీ ర్యాగింగ్ కమిటీ వేసి విచారణ నివేదిక కమిటీని సిద్ధపరచమన్నదని తెలియపరచిన రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం విశ్వవిద్యాలయ రహస్య సమాచారాన్ని వీసీకి తెలియకుండా పత్రికకు ఎందుకు ఇచ్చాడన్నది వంద రకాల ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. పైగా యూజీసీ రిజెక్ట్ చేసిందని తెలుపుతున్న ప్రిన్సిపాల్ నివేదికను ఆసరాగా చేసుకుని ఆరుగురు సీనియర్ విద్యార్థినీలను సెమిస్టర్ సస్పెండ్ చేస్తున్నామంటూ ఎందుకు ఆర్డర్ తీయాల్సి వచ్చిందో రిజిస్ట్రార్ మతి దొబ్బినట్టుగా ఉందని విశ్వవిద్యాలయం తీవ్రంగా విమర్శిస్తుంది. ఇదంతా కేవలం ఒక కీచక బ్రోకర్ గాడు ఆడిస్తున్న చట్టవిరుద్ధమైన న్యాయవిరుద్ధమైన విశ్వవిద్యాలయ విరుద్ధమైన ప్రక్రియలో రిజిస్ట్రార్ ఇరుక్కుపోతూ వీసిని ప్రభుత్వాన్ని ఇరికించే ప్రయత్నం చేస్తున్నాడన్నది స్పష్టంగా వెళ్లడవుతుంది.రెండవ తారీకు లోపే యూజీసికి మెయిల్ పంపడం జరిగినప్పటికీ అప్పటికే ఆంటీ ర్యాగింగ్ కమిటీ విచారణ కొనసాగుతుండగా ప్రిన్సిపాల్ నివేదికతో ఆంటీ ర్యాగింగ్ కమిటీ నివేదిక పూర్తి కాకుండానే 4వ తారీకున విద్యార్థులను సస్పెండ్ చేస్తున్నట్లు నటిస్తూ తదుపరి 17 పేజీలతో కూడిన ఆంటీ ర్యాగింగ్ కమిటీ నివేదికను సిద్ధపరచిన రిజిస్ట్రార్ వాట్సాప్ గ్రూపులలో తిరుగుతున్న శ్రీవిద్య వాంగ్మూల పత్రం ఎవరు రాశారో ఇప్పటివరకు ఎందుకు పసిగట్టలేకపోతున్నారని తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి. ఆంటీ ర్యాగింగ్ కమిటీలో విద్యార్థినిలను విచారించింది కమిటీ చైర్మన్ ఐన రిజిస్ట్రారా,కన్వీనర్ ఆచార్య ఈసం నారాయణ,ఎవరు విచారణ చేపట్టారు అనేది కీలక పరిణామంగా మారబోతుందని కీచకుని సెల్ఫోన్లో విద్యార్థినిల విచారణ రికార్డింగ్ల ఆధారాలను ఎందుకు పొందుపరచుకున్నాడని చైర్మన్,కన్వీనర్లు విచారణ జరిపించలేదని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ రెండు కమిటీల నివేదికలను కీచకుని దగ్గర ఎందుకు పెట్టాల్సి వచ్చిందంటూ విశ్వవిద్యాలయ సమాజం రిజిస్ట్రార్ ను సూటిగా ప్రశ్నిస్తుంది. అందులో భాగంగానే సీనియర్ విద్యార్థినీలను కోర్టుకు వెళ్ళమని కీచకుని సలహా మేరకు సమాచారం పంపించి కోర్టుకు వెళ్లేలా చేసిన రిజిస్ట్రార్,యూనివర్సిటీ పరువును వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి పరువును,ప్రభుత్వం పరువును ఏం చేద్దామని ఆలోచన చేస్తున్నాడో తెలియదు గానీ తప్పుల మీద తప్పులకు పాల్పడుతూ విశ్వవిద్యాలయాన్ని దుబారావలయంగా మార్చడానికి కంకణ బద్ధుడయ్యాడున్నది మాత్రం స్పష్టంగా వెళ్లడవుతుంది. కోర్టును ఆశ్రయించిన విధానంలో విశ్వవిద్యాలయ అధికారులకు వ్యతిరేకంగా ప్రిన్సిపాల్ కు వ్యతిరేకంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమర్పించబడిన కూచికత్తు పత్రాలలో దాగి ఉన్న అంశం ఏందో దానికి అసమర్థుడైన,అర్హత లేని రిజిస్ట్రార్ స్టాండింగ్ కౌన్సిల్ ద్వారా ఎందుకు జవాబు చెప్పలేకపోయాడో ఎవరికి చెప్పకపోయినా పర్వాలేదు గానీ తెలంగాణ విద్యా కార్యదర్శికి,కేయూ వీసికి,తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రికి తప్పకుండా బదులివ్వాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎఫ్ఐఆర్ 40/2026 నమోదు చేయబడి రిమాండ్ రిపోర్టును కోర్టుకు సమర్పించిన విధానంలో పోలీస్ అధికారులు అరెస్టు విషయాలను ఏ విధంగా చూపించారో ఎఫ్ఐఆర్ కాపీలో నమోదైన పేర్లు కలిగిన వ్యక్తులు కమిటీ విచారణలో భాగస్తులుగా ఉన్నారా కమిటీ ముందుకు హాజరయ్యారా ,హాజరు కాలేదా అనే విషయాలను కోర్టుకు తెలపడంలో రిజిస్ట్రార్ రామచంద్రం ఎఫ్ఐఆర్ నమోదు చేయబడిన విషయంలో చట్టాన్ని కమిటీ నివేదికకు విద్యార్థినిలు హాజరైన విషయాన్ని ఉన్నత న్యాయస్థానానికి తెలియపరచకుండా తన వ్యక్తిగత కక్ష సాధింపును శ్రీవిద్య కుటుంబం పై కనపరుస్తూ మొత్తం మీదుగా కీచకుడు ఆడిస్తున్న డ్రామాలో బలైపోతున్నడన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోతుండడం చిట్టచివరకు శ్రీవిద్య కేసు వీసీ చుట్టూ,తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి చుట్టూ,విద్యాశాఖ మంత్రి చుట్టూ చుట్టుకునే వరకు కీచకుడు రిజిస్ట్రార్ ను చేతిలో పెట్టుకొని రాజకీయాన్ని ఆడించడం మానేలా లేడనేది కోర్టును ఆశ్రయించిన విధానంలోని అఫిడవిట్లో పొందుపరిచిన అంశాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని దీన్నంతటిని బట్టి చూస్తే శ్రీవిద్య ఆత్మహత్య చేసుకున్న విధానంపై జరుగుతున్న కేసులో ఇప్పటివరకు దాడికి పాల్పడిన విధానంపై విచారణ చేపట్టిన సందర్భాల్లో అందరి మొబైల్ కి సంబంధించిన వాట్సప్ చాట్స్ కాల్ రికార్డింగ్ ఆధారాలు కాల్ డాటా ఆధారాలు సేకరించాల్సి ఉంటుండగా కేవలం తెల్లకాగితాలపై శ్రీవిద్య సంతకాలు తీసుకున్న వ్యక్తులు వాటిపై వాంగ్మాల పత్రాలు రాసుకొని తారీకులు లేని పేపర్లను వాట్సాప్ గ్రూపులలో చెక్కర్లు కొట్టించిన కీచకుడు రిజిస్ట్రార్ పదవి విరమణ పొందే అంతవరకైనా కేసులో ఇరుక్కోక తప్పదు అనేది వాళ్లు కనపరుస్తున్న అత్యుత్సాహం,వాళ్లు ప్రదర్శిస్తున్న అక్రమ విచారణ విధానం,వాళ్ల కుండబడిన అధికారపు అహంకారంతో రహస్య సమాచారాన్ని బయటకు పొక్కేలా చేయడం,శ్రీవిద్య కేసు విషయాలకు సంబంధించిన విచారణ నివేదిక ఆధారాలను షీల్డ్ కవర్లలో భద్రపరుచుకుంటూ పాత కమిటీ (ప్రిన్సిపాల్)కమిటీ నివేదికలు బుట్ట దాతలు అంటూ ప్రచారాలు చేయడం అంతా చూస్తుండగానే జరిగిపోతుందని విద్యార్థి సమాజం తీవ్రంగా హెచ్చరిస్తుంది. దీన్ని బట్టి చూస్తే రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకు,చట్టం అంటే న్యాయస్థానం అంటే ఏమాత్రం గౌరవం లేదని కేవలం కీచకుడు మోజులో పడి శ్రీవిద్య కేసును పలువిదాల అక్రమాలకు పునాదులు వేయిస్తున్నాడన్నది మాత్రం స్పష్టంగా వెళ్లడవుతుంది. వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి,త్వరితగతిన మేలుకుంటారా,కీచకుడు రిజిస్ట్రార్ చేతిలో కీలుబొమ్మగా మారిపోతారా గమనించ బద్ధులై ఉన్నారంటూ విద్యార్థి సంఘాలు గుర్తుచేస్తున్నాయి.

**న్యాయస్థానాన్ని నమ్మభలికిందెవరు**

# హసన్‌పర్తిలో హిందూ ధర్మ సమ్మేళనం

**ఆధ్యాత్మిక సందేశాలతో మహాసభకు విస్తృత ఏర్పాట్లు**






**హన్మకొండ జిల్లా/హసన్ పర్తి, 12 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి భస్తీ కేంద్రంగా ఈ నెల 20వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల (పెద్దబడి) ప్రాంగణంలో జరగబోయే హిందూ ధర్మ సమ్మేళనం ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహణ అధ్యక్షులు నాగమళ్ల సంతోష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం, యువతలో సాంప్రదాయ విలువలను బలపరచడం, హిందూ ధర్మంపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత కాలంలో ధర్మం, సంస్కృతి, ఆచార వ్యవహారాలపై అవగాహన పెంపు అత్యంత అవసరమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శనం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పూజ్య శ్రీ జ్ఞానచైతన్యానంద స్వామీజీ హాజరై హిందూ ధర్మ సారాంశం, ఆధ్యాత్మిక జీవన విధానం, ధర్మాచరణ ప్రాముఖ్యతపై విశేష ప్రసంగం చేయనున్నారు. ఆయన సందేశం భక్తుల్లో ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన వక్తగా తెలంగాణ ప్రాంత ప్రచారక్ (ఆర్ఎస్ఎస్) శ్రీలింగం శ్రీధర్ జీ పాల్గొని సమాజ నిర్మాణంలో ధర్మం పాత్ర, యువత బాధ్యత, దేశభక్తి విలువలపై తన సందేశాన్ని అందించనున్నారు. అలాగే ప్రముఖ జర్నలిస్ట్ శ్రీమతి దేవికా రెడ్డి సమకాలీన సామాజిక పరిస్థితుల్లో ధర్మం ప్రాధాన్యం, మీడియా పాత్రపై తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. కార్యక్రమం ముగింపులో స్వామీజీ ఆశీర్వచనం, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు, తాగునీరు, కూర్చునే వసతి వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఈ సమ్మేళనానికి హసన్‌పర్తి పట్టణ ప్రజలు, యువకులు, మహిళలు, వివిధ వర్గాల ప్రతినిధులు, పురప్రముఖులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా సాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఏర్పాట్ల సమావేశంలో హిందూ ధర్మ నిర్వాహణ బృందం సభ్యులు పాల్గొని కార్యక్రమ నిర్వహణపై సమగ్ర చర్చ జరిపి బాధ్యతలను పంచుకున్నారు. సమ్మేళనం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తున్నామని వారు వెల్లడించారు. మొత్తంగా, హసన్‌పర్తిలో జరగబోయే ఈ హిందూ ధర్మ సమ్మేళనం ఆధ్యాత్మిక, సామాజిక పరంగా ప్రజలకు మార్గదర్శకంగా నిలవనుందని, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి కొబ్బరి నీళ్లు పంపిణీ చేసిన విష్ణురెడ్డి






**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విధుల్లో నిమగ్నమైన ట్రాఫిక్ సిబ్బందికి ఉపశమనం కలిగించే కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న సుమారు 60 మంది ట్రాఫిక్ పోలీసులకు కొబ్బరి నీళ్లు పంపిణీ చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి స్వయంగా ట్రాఫిక్ సిబ్బందికి కొబ్బరి నీళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండలో నిరంతరం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం అవసరమని తెలిపారు. ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్న వారికి ఇలాంటి చిన్న సహాయం కూడా ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



**కాజీపేట / జై భీమ్ న్యూస్ :**

47వ డివిజన్, డీజిల్ కాలనీకి చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కీ॥శే॥ పోగుల రంగయ్య ఇటీవల మరణించగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వారి నివాసానికి చేరుకోని రంగయ్య చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇస్తూ, వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరిల్ లారెన్స్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**మహనీయుల జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది**





**(కేయూ జై భీమ్ న్యూస్)**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం గారు విచ్చేసి క్రీడాకారులను ముఖాముఖి పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మహనీయుల స్ఫూర్తిని ప్రతి ఒక్క విద్యార్థి పునికి పుచ్చుకోనీ వారి ఆశయ సాధన లో నడవాలని మరియు అదే విధంగా చదువుతోపాటు ప్రతి విద్యార్థి మానసికంగా శారీరకంగా ఉత్సాహంగా ఉండాలంటే క్రీడల్లో కూడా రాణించాలని చెప్పడం జరిగింది. మొదటి రోజు మ్యాచ్లో భాగంగా బీటెక్ విద్యార్థులు వర్సెస్ ఇంటిగ్రేటెడ్ విద్యార్థుల మధ్య మ్యాచ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొచ్చు తిరుపతి మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్ మాదిగ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ యూనివర్సిటీ అధ్యక్షులు రాణా ప్రతాప్ మాదిగ కెయూ అధికార ప్రతినిధి అడ్డూరి గణేష్ మాదిగ తిలక్, సూర్య ,పార్థసారధి మరియు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# దేశాభివృద్ధికి యువతే ప్రధాన శక్తి

విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురాగలం... ఎర్రబెల్లి స్వర్ణ






**కాళోజీ కళాక్షేత్రం / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించిన ఇన్స్పైర్ ఐఐటి ఎక్సెన్స్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎర్రబెల్లి స్వర్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ గారు మాట్లాడుతూ...విద్యార్థుల ప్రతిభ, కృషి, పట్టుదల చూసి ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ రోజుల్లో పోటీ వాతావరణంలో ముందుకు సాగాలంటే నిరంతర శ్రమ, క్రమశిక్షణ, మరియు స్పష్టమైన లక్ష్యంతో పనిచేయడం చాలా ముఖ్యమని సూచించారు. దేశాభివృద్ధికి యువతే ప్రధాన శక్తి అని, విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురాగల సామర్థ్యం యువతలో ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఇన్స్పైర్ ఐఐటి ఎక్సలెన్స్ అవార్డ్స్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, మరింత మెరుగైన లక్ష్యాలను ఏర్పరుచుకునేలా ప్రేరణనిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల టాపర్లను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

'కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్'గా మరోసారి ప్రతిభ చాటిన ప్రభుత్వ విద్యాసంస్థ



**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 12 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరోసారి రాష్ట్ర స్థాయి ర్యాంకులతో ఘన విజయాన్ని సాధించింది. ఇప్పటికే 'ర్యాంకుల కళాశాల'గా గుర్తింపు పొందిన ఈ విద్యాసంస్థ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన "కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డుతో మరింత ప్రతిష్టను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లోనూ అద్భుత ప్రదర్శనతో తన ప్రతిభను మరోసారి నిరూపించింది. కార్పొరేట్ విద్యాసంస్థల పోటీని తట్టుకుని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ ఈ కళాశాల జిల్లాలోనే అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేసి ప్రత్యేక గుర్తింపు పొందింది. విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బైపీసీ విభాగంలో ఎం. ఆదిత్య 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. అదే విభాగంలో ఎం. చరణ్య (982), జి. చైతన్య (969), పి. సత్య (940) మార్కులతో రాణించారు. యంపీసీ విభాగంలో సిహెచ్. సాత్విక (977), వి. రాహుల్ (967), టి. సాహితి (956), శ్రీ వర్ష (933) మార్కులతో ప్రతిభ చాటారు. సీఈసీ విభాగంలో కె. రష్మిత సింగ్ 892 మార్కులు సాధించింది. యంపీసీ ప్రథమ సంవత్సరంలో ఒక విద్యార్థి 470కి గాను 443 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి. సునీత మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో కూడా అత్యున్నత ఫలితాలు సాధ్యమని విద్యార్థులు మరోసారి నిరూపించారని అన్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం ఈ విజయానికి కారణమని తెలిపారు. కళాశాల అభివృద్ధి కమిటీ బాధ్యులు చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లో గుణాత్మక విద్యపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, ఈ కళాశాల ప్రతిభావంతుల తయారీలో ముందంజలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు హరి ప్రసాద్, సరిత, శ్రీనివాస్, సుమలత, డా. పద్మారాణి, సాయి ప్రసాద్, సైదులా సాహెబ్, డి. వెంకట కృష్ణ, ఎస్. శివ శంకర్, డా. ఆర్. విజయ్ కుమార్, డా. ఏ. సత్యనారాయణ మూర్తి, రవి ప్రకాష్ తదితరులు విద్యార్థులను అభినందించారు. మొత్తంగా హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరోసారి రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటుకుని ప్రభుత్వ విద్యాసంస్థల ప్రతిష్టను మరింతగా పెంచిందని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని





అవినీతి,అక్రమాలు,భూ కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

ప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 31వ డివిజన్ పరిధిలోని శాయంపేట మరియు సుభాష్ వీధిలో సైడ్ డ్రైన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యం కలిగిన శాయంపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత పదేళ్లలో స్థానిక ప్రజలను పట్టించుకోని నాయకులను చూసిన ప్రజలు, ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. గత రెండేళ్లలోనే ఈ ప్రాంతాన్ని దాదాపు 50 సార్లు పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థలు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలల అభివృద్ధి, దేవాలయాల పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో కొత్త రోడ్లు నిర్మించడంతో అవి మోడల్ కాలనీలుగా మారాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సహకారం, స్థానిక నాయకత్వ ఐక్యతతో సమిష్టి కృషి ఫలితంగా వరంగల్ నగరం రూపురేఖలు మారుతున్నాయని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధిస్తామని నమ్మకం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేపడుతున్నప్పటికీ, కొందరు ప్రతిపక్ష నాయకులు వాటిని తమ కృషిగా ప్రచారం చేసుకోవడం సరైంది కాదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు నిధులు తీసుకురాలేదని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ఎందుకు విఫలమయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వరంగల్ నగరంలో గత ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. అదేవిధంగా నగరంలో భూకబ్జా సమస్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు.తమ పార్టీకి చెందిన వారైనా, తమ పేరును ఉపయోగించుకొని అవకతవకలకు పాల్పడిన వారైనా కఠిన చర్యలు తప్పవని, అలాంటి విషయాలను ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, నాయకులు సత్తు రమేష్, వేణు, రాజు, రమేష్ యాదవ్, సురేష్,కృష్ణ,ఇంజినీరింగ్ అధికారులు ఈఈ రవి కుమార్, డీఈ శ్రీకాంత్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతి కోసం జ్వలిస్తున్న ఆత్మ.. నిద్రను త్యజించిన మందకృష్ణ మాదిగ





**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

మత గ్రంథాల మధ్య జవాబుల కోసం అహర్నిశ పోరాటం -- ఒక నాయకుడి నిశ్శబ్ద విప్లవం, ఒక జాతి మేల్కొలుపు పిలుపు

ఒక జాతి భవిష్యత్తు అంధకారంలోకి జారిపోతుంటే...

ఒక సమాజం తన మూలాలను కోల్పోతుంటే...

ఒక వర్గం తన దిశను, తన ధ్యేయాన్ని మరచిపోతుంటే...

ఆ బాధను నిజంగా అనుభవించే వారు ఎంతమంది?

చాలామంది చూస్తారు.

మరికొందరు విమర్శిస్తారు.

ఇంకొందరు ఆ పరిస్థితిని తమ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారు.

కానీ --- ఆ జాతి కోసం తన నిద్రను త్యజించి, తన ఆత్మను ప్రశ్నలతో కాల్చుకుంటూ, జవాబుల కోసం అహోరాత్రులు పోరాడే నాయకులు చాలా అరుదు.

అలాంటి అరుదైన ఆత్మల్లో ఒకరు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.

"నా జాతి ఎటు పోతోంది?"

ఇది ఒక ప్రశ్న కాదు... ఇది ఒక ఆర్తనాదం.

"నా ప్రజలకు నేను ఏ సందేశం ఇవ్వాలి?"

ఇది ఒక ఆలోచన కాదు... ఇది ఒక బాధ్యత.

ఈ బాధ్యతను ఆయన మాటల్లో కాదు... తన శ్వాసలో మోస్తున్నారు.

ప్రతి రాత్రి ఆయనకు నిద్ర రావడం లేదు --- ఎందుకంటే ఆయన మనసు నిశ్శబ్దంగా ఉండటానికి నిరాకరిస్తోంది.

ప్రతి క్షణం ఆయనలో ఒక సంగ్రామం నడుస్తోంది.

"ఎక్కడ తప్పు జరిగింది?"

"ఎందుకు మన జాతి వెనుకబడింది?"

"ఎలా ఈ పరిస్థితిని మార్చాలి?"

ఇవి కేవలం ప్రశ్నలు కావు... ఇవి ఒక యోధుడి అంతర్మథనం.

ఈ కాలంలో సమాజం విభజనలతో, అసమానతలతో, ద్వేషాలతో కుదేలవుతోంది.

మతం పేరుతో గోడలు పెరుగుతున్నాయి.

అభివృద్ధి పేరుతో విలువలు కరిగిపోతున్నాయి.

ఇలాంటి సమయంలో సాధారణ నాయకత్వం రాజకీయాల చుట్టూ తిరుగుతుంది.

పదవులు, అధికారాలు, ప్రయోజనాలు --- ఇవే లక్ష్యాలుగా మారిపోతాయి.

కానీ మందకృష్ణ మాదిగ ఆ దారిని ఎంచుకోలేదు.

ఆయన ఎంచుకున్న దారి కఠినమైనది...

అది లోతైనది...

అది ఆత్మను పరీక్షించే మార్గం.

ఆయన ప్రతి మత గ్రంథాన్ని అధ్యయనం చేస్తున్నారు.

కేవలం చదవడం కాదు...

ప్రతి పదాన్ని విడమరిచి చూస్తున్నారు

ప్రతి భావాన్ని లోతుగా గ్రహిస్తున్నారు

ప్రతి సందేశాన్ని తనలో కలుపుకుంటున్నారు

హిందూ శాస్త్రాలు...

బౌద్ధ తత్వం...

క్రైస్తవ బోధనలు...

ఇస్లాం ఉపదేశాలు...

ఏది ఆయనకు పరాయి కాదు.

ఎందుకంటే ఆయనకు మతం ముఖ్యం కాదు ---

మానవత్వం ముఖ్యం.

సమానత్వం ముఖ్యం.

జాతి గౌరవం ముఖ్యం.

ఈ కాలంలో చాలామంది నాయకులు ప్రజల ముందుకు వచ్చి ప్రసంగాలు చేస్తారు.

కానీ తమలోకి చూసే ధైర్యం మాత్రం చూపించరు.

మందకృష్ణ మాదిగ మాత్రం ప్రజల ముందుకు రావడానికి ముందు...

తన ఆత్మ ముందు నిలబడుతున్నారు.

ఇది కేవలం అధ్యయనం కాదు...

ఇది ఒక తపస్సు

ఇది ఒక యజ్ఞం

ఇది ఒక నిశ్శబ్ద విప్లవం

ఆయన నిద్రలేని రాత్రులు...

ఆయన ఆలోచనల బాధ...

ఆయన చేస్తున్న ఈ కృషి --- ఇవన్నీ కలిపి ఒక భారీ మార్పుకు బీజాలు కావచ్చు.

పద్మశ్రీ అవార్డు ఆయనకు ఒక గుర్తింపు ఇచ్చింది.

కానీ ఆయన చేస్తున్న ఈ సాధన ఆయనను ఒక ఆలోచనగా, ఒక ఉద్యమంగా మార్చుతోంది.

ఇప్పుడు ప్రశ్న సమాజం ముందు ఉంది

మనం ఆయన తపనను అర్థం చేసుకుంటామా?

ఆయన వెతుకుతున్న సత్యాన్ని స్వీకరిస్తామా?

లేక మరో గొప్ప ప్రయత్నాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తామా?

చరిత్ర చెబుతుంది

ప్రతి విప్లవం ఒక ఆలోచనతో మొదలవుతుంది

ప్రతి మార్పు ఒక మనిషి మనసులో పుడుతుంది

ప్రతి జాతి మేల్కొలుపు ఒక ఆత్మ యుద్ధంతో ప్రారంభమవుతుంది

మందకృష్ణ మాదిగ చేస్తున్న ఈ ఆత్మయుద్ధం కూడా అలాంటిదే.

ఇది కేవలం ఒక వ్యక్తి ప్రయాణం కాదు...

ఇది ఒక జాతి గౌరవం కోసం పోరాటం

ఇది ఒక సమాజం మేల్కొలుపు కోసం పిలుపు

ఇది భవిష్యత్తును మార్చే ఆలోచనల అగ్ని

ఈ అగ్ని నిశ్శబ్దంగా మండుతోంది...

కానీ ఒక రోజు అది మార్పు జ్వాలగా మారే అవకాశం ఉంది.

చివరిగా ఒక నిజం

మందకృష్ణ మాదిగ నిద్రపోవడం లేదు...

ఎందుకంటే ఆయన తన జాతిని నిద్రలేపాలని సంకల్పించారు.

ఆయన పోరాటం ముగియదు...

ఆయన ప్రశ్నలు ఆగవు...

ఆయన తపన చల్లారదు...

ఎందుకంటే

ఇది ఒక వ్యక్తి కథ కాదు...

ఇది ఒక జాతి భవిష్యత్తు కథ.

శ్రీకాంత్ హన్మకొండ, జై భీమ్ ప్రతినిధి
9849309291

# ప్రజలతో మమేకం... సేవలో ముందంజ






### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల మధ్య నిరంతరం తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న నాయిని రాజేందర్ రెడ్డి మరోసారి తన ప్రజాసేవా నిబద్ధతను చాటుకున్నారు. నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై వాటిని విజయవంతం చేశారు. ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి, విద్య, క్రీడలు, సామాజిక సమానత్వం వంటి అంశాలపై తన దృష్టిని స్పష్టంగా వ్యక్తం చేశారు.

**ప్రతిభను ప్రోత్సహించిన ఎమ్మెల్యే**

హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఇన్స్పైర్ ఐఐటి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఎక్సలెన్సీ అవార్డు 2026" కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులను సన్మానించి వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే, విద్యార్థులు కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. "విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది" అని పేర్కొంటూ, విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటూ దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలను ప్రోత్సహించాలని ఆయన అన్నారు.

**యువతలో క్రీడా స్ఫూర్తి పెంపు**

తదుపరి స్వోర్డ్స్‌కై షోటోకాన్ కరాటే అకాడమీ – ఇండియా ఆధ్వర్యంలో ప్రారంభమైన నూతన శిక్షణ తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ అకాడమీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఫునాకోషి షోటోకాన్ కరాటే అసోసియేషన్ వరల్డ్ (జపాన్) మరియు కరాటే ఇండియా ఆర్గనైజేషన్‌కు అనుబంధంగా పనిచేస్తుండటం విశేషమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక దృఢత్వానికి కూడా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా పెంపొందుతాయని చెప్పారు. యువత చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



**అంబేద్కర్ ఆశయాల స్మరణ**

తదుపరి 48వ డివిజన్‌లో నిర్వహించిన డా. బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం, ఆయన పోరాడిన సామాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**ప్రజలతో సన్నిహితంగా**

ఈ కార్యక్రమాలన్నింటిలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకోవడం, సమస్యలను వినడం ఎమ్మెల్యే ప్రత్యేకతగా నిలుస్తోంది. ప్రజలకు చేరువగా ఉండే నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్న నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమలో ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందుతున్నారు. ఆయన చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల స్పందనను తెచ్చిపెడుతున్నాయి.

# భోగేశ్వరాలయంలో అవకతవకల కలకలం

### లోకాయుక్త దాకా వెళ్లిన భక్తుల ఫిర్యాదు
### అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు

**వరంగల్, 12 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని మట్టేవాడ ప్రాంతంలో ఉన్న శ్రీ భోగేశ్వరాలయం ప్రస్తుతం తీవ్ర వివాదాలకు కేంద్రంగా మారింది. ఆలయ నిర్వహణలో అనేక లోపాలు, ముఖ్యంగా ఆదాయ నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనధికార పూజార్ల అనుచిత ప్రవర్తన, అధికార పూజారి విధుల్లో నిర్లక్ష్యం, అలాగే భక్తులకు కల్పించాల్సిన కనీస సౌకర్యాల లోపం వంటి అంశాలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. భక్తుల ఆరోపణల ప్రకారం, ఆలయంలో జరిగే ప్లేట్ కలెక్షన్‌ను హుండీలో వేయకుండా పూజారులు స్వయంగా దాచుకుంటున్నారని, ఇది దేవదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధమని చెబుతున్నారు. ఆలయ ఆదాయానికి గండి కొట్టే విధంగా జరుగుతున్న ఈ చర్యలు భక్తుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నాయి. అంతేకాకుండా, అధికార పూజారి సమయపాలన పాటించకపోవడం వల్ల దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోతున్నారు. ఆలయంలో శుభ్రత, క్రమబద్ధత, సేవల నిర్వహణలో కూడా అనేక లోపాలు ఉన్నాయని భక్తులు పేర్కొంటున్నారు. ఈ సమస్యలపై స్థానిక భక్తులు పలుమార్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ)కు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం పరిస్థితిని మరింత దిగజార్చింది. దీంతో విసుగెత్తిన భక్తులు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును గమనించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, విషయాన్ని సీరియస్‌గా తీసుకుని విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని దేవదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఈ ఆదేశాలు అమలులోకి రాకపోవడం, ఎటువంటి విచారణ జరగకపోవడం అధికార వ్యవస్థ పనితీరుపై అనుమానాలను రేకెత్తించింది. కలెక్టర్ ఆదేశాలను కూడా పట్టించుకోకపోవడం గమనార్హంగా మారింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఫిర్యాదుదారుడు తెలంగాణ లోకాయుక్తను ఆశ్రయించాడు. ఫిర్యాదును పరిశీలించిన లోకాయుక్త కార్యాలయం, విధుల్లో నిర్లక్ష్యం, దేవాలయ ఆదాయంలో అక్రమాలు, భక్తులకు కలుగుతున్న అసౌకర్యాలపై వివరణ ఇవ్వాలని ఎండోమెంట్ అధికారికి నోటీసులు జారీ చేసింది. శుక్రవారం వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించిన నేపథ్యంలో, సంబంధిత ఈఓ లోకాయుక్త ఎదుట హాజరైనట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ వ్యవహారం బహిర్గతం కావడంతో కొందరు సామాజిక కార్యకర్తలు, హిందూ భక్త బంధువులు ఈఓను సంప్రదించి వివరణ కోరగా, విషయం వాస్తవమేనని ఆయన సంక్షిప్తంగా సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు, తదుపరి చర్యలపై వ్యక్తిగతంగా కలిసినప్పుడు వెల్లడిస్తానని ఆయన పేర్కొన్నారు. అయితే సమస్య లోకాయుక్త స్థాయికి చేరుకున్నప్పటికీ ఆలయంలో పరిస్థితులు యథాతథంగా కొనసాగుతుండడం భక్తులను తీవ్రంగా కలవరపెడుతోంది. "ఇంత పెద్ద స్థాయికి వెళ్లినా మార్పు లేకపోవడం బాధాకరం" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆలయ ధర్మకర్తల పాత్రపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఆలయ పరిపాలనపై పర్యవేక్షణ వహించాల్సిన వారు మౌనం వహించడం సరైనదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని పారదర్శక విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆలయ పరిపాలనలో పారదర్శకత తీసుకువచ్చి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై అధికారులు తీసుకునే తదుపరి చర్యలపై అందరి దృష్టి నెలకొంది.




# మహనీయుల స్ఫూర్తితో క్రీడా సంబరం

### కాకతీయ విశ్వవిద్యాలయంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం

**కాకతీయ యూనివర్సిటీ జై /భీమ్ న్యూస్ :**

మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కె యు లొ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించడంతో పాటు మహనీయుల ఆశయాలను చాటిచెప్పే లక్ష్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య వల్లూరి రామచంద్రం కేయూ రిజిస్టర్ హాజరై క్రీడాకారులను ముఖాముఖిగా పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల్లో ఉన్న ఉత్సాహాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. మహనీయుల స్ఫూర్తిని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టాలని సూచించారు. వారి ఆశయ సాధనలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలను సమన్వయం చేసుకోవడం ద్వారా విద్యార్థులు మరింత విజయవంతమైన భవిష్యత్తును నిర్మించగలరని అన్నారు. టోర్నమెంట్‌లో భాగంగా మొదటి రోజు బీటెక్ విద్యార్థులు మరియు ఇంటిగ్రేటెడ్ విద్యార్థుల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ ఉత్సాహభరితంగా సాగుతూ క్రీడాకారుల ప్రతిభను ప్రతిబింబించింది. ఈ



కార్యక్రమంలో బొచ్చు తిరుపతి (మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), మంద భాస్కర్ (సీనియర్ నాయకులు), కుమ్మరి శ్రీనాథ్ (యూనివర్సిటీ అధ్యక్షులు), రాణా ప్రతాప్ (కె యు అధికార ప్రతినిధి), అడ్డూరి గణేష్, తిలక్, సూర్య, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు. వారి సమక్షంలో టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభమై విద్యార్థుల్లో క్రీడల పట్ల మరింత ఆసక్తి పెంపొందించింది.

# చారిత్రక వైభవాన్ని ఆవిష్కరించిన క్షేత్ర పర్యటన



**ఉమ్మడి వరంగల్ జిల్లా / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విద్యార్థుల అధ్యయనం కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పీజీ రెండవ సంవత్సరం విద్యార్థులు చరిత్ర, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించుకునే లక్ష్యంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు ప్రాచీన కట్టడాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు, శిలాశాసనాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను లోతుగా అధ్యయనం చేశారు.

**రామప్ప దేవాలయ సందర్శన**

ఈ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది రామప్ప దేవాలయం. 12వ శతాబ్దంలో నిర్మితమైన ఈ ఆలయం కాకతీయుల శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. ఆలయ నిర్మాణ శైలి, శిల్ప సంపద, ప్రత్యేక శిలాశాసనాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు కాకతీయుల కాలపు చరిత్ర, కళా నైపుణ్యంపై లోతైన అవగాహన పొందారు.

**పాండవుల గుట్టలో చారిత్రక అవగాహన**

తదుపరి విద్యార్థులు పాండవుల గుట్ట ను సందర్శించారు. ఈ ప్రదేశం ప్రాచీన గుహాచిత్రాలు, రాతి నిర్మాణాలతో ప్రసిద్ధి చెందింది. అక్కడి శిల్పాలు, చిత్రాలు ప్రాచీన మానవ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయని అధ్యాపకులు వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించి చారిత్రక అంశాలను నమోదు చేసుకున్నారు.

**మేడారం సమ్మక్క సారక్కల దర్శనం**

అనంతరం విద్యార్థులు తెలంగాణకు ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతర ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ జాతర భారతదేశంలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా గుర్తింపు పొందింది. సమ్మక్క–సారక్కల గాథ, గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ సందర్శన వారికి తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యంపై విశేష అవగాహన కలిగించింది.

**అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు**

ఈ క్షేత్ర పర్యటనలో తెలుగు శాఖ అధ్యాపకులు డా. కర్రే సదాశివ, డా. బానోతు స్వామి పాల్గొని ప్రతి ప్రదేశం యొక్క చారిత్రక, సాహిత్య ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అలాగే సిబ్బంది సత్య వివేచన, నాగరాజు కూడా ఈ పర్యటనలో పాల్గొని విద్యార్థులకు సహకారం అందించారు.

**విద్యార్థుల్లో చరిత్రపట్ల ఆసక్తి పెంపు**

ఈ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాల్లో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం పొందారు. చారిత్రక కట్టడాలు, సంస్కృతి, సంప్రదాయాలపై వారికి స్పష్టమైన అవగాహన ఏర్పడింది. ఇలాంటి పర్యటనలు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

# వేములవాడలో ఫేక్ జర్నలిస్టు అరెస్ట్..

### బాధితుడి నుంచి డబ్బుల దోపిడీ



**వేములవాడ, 12 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

విలేకరి ముసుగులో వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ జర్నలిస్టును వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాధితులను బెదిరించే వారిపై కఠిన చర్యలు తప్పవని టౌన్ సీఐ బి. వీర ప్రసాద్ హెచ్చరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటకు చెందిన గోడిశేల మహేష్ అనే వ్యక్తి తనను జర్నలిస్టుగా పరిచయం చేసుకుని వేములవాడ పట్టణంలోని ఓ సూపర్ మార్కెట్ యజమానిని లక్ష్యంగా చేసుకున్నాడు. అధికారులతో తనిఖీలు చేయిస్తానని, పత్రికల్లో ప్రతికూల వార్తలు ప్రచురిస్తానని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేశాడు. అంతటితో ఆగకుండా కత్తితో ప్రాణహాని తలపెడతానని బెదిరించి, బాధితుడి నుండి ఫోన్ పే ద్వారా రూ. 42,000 వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మరిన్ని డబ్బుల కోసం వేధింపులకు దిగడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామ్మోహన్, కానిస్టేబుల్ గోపాల్ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సంబంధిత సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా సీఐ బి. వీర ప్రసాద్ మాట్లాడుతూ, మీడియా లేదా అధికారుల పేరుతో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై ఎలాంటి ఉపశమనం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా నిందితుడు మహేష్ చేతిలో మరెవరైనా మోసపోయి ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు

**పునరాలోచించుకోవాలి: మహేశ్ కుమార్ గౌడ్**





**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరాలని తీసుకున్న నిర్ణయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోసిన ఆయన, కేవలం స్థానికంగా ఉన్న చిన్నపాటి విభేదాల కారణంగా పార్టీని వీడటం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. దశాబ్దాల పాటు కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతిపై అలుపెరగని పోరాటం చేసిన జీవన్ రెడ్డి, ఇప్పుడు అదే కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోవడానికి సిద్ధపడటం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు ఆయన రాజకీయ స్థాయికి తగవని, నవ్వుల పాలు కావద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇచ్చిందని, కీలక బాధ్యతలు అప్పగించిందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యక్తిగత అసంతృప్తి కంటే పార్టీ సిద్ధాంతాలే ముఖ్యమని, ఇన్నేళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. పార్టీ వీడినప్పటికీ ఆయనపై తమకు వ్యక్తిగత గౌరవం ఉందని, అయితే ఇప్పటికైనా తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ జీవన్ రెడ్డి తన మనసు మార్చుకుని వెనక్కి తగ్గితే అది ఆయన రాజకీయ భవిష్యత్తుకు, పార్టీకి మేలు చేస్తుందని అన్నారు. రాజకీయాల్లో ఆవేశం కంటే ఆలోచన ముఖ్యమని, ఆయన తప్పుడు దారిలో వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సామాజిక సమానత్వానికి చిహ్నం

## జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

**హన్మకొండ, 12 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత, మహామేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని పలు ప్రముఖులు పిలుపునిచ్చారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను అనుభవిస్తున్న ప్రతి భారత పౌరుడు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఆదివారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞాన మాలంకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ బండి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య, అడ్వకేట్ దండు మోహన్, రైల్వే ఉద్యోగుల జేఏసీ నాయకులు కొండా నర్సింగరావు, డీటీ గాదం రమేష్ మాట్లాడుతూ--- డాక్టర్ అంబేద్కర్ వంటి మహోను భావుడు భారతదేశంలో పుట్టడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. సామాజిక సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం, సోదరభావం వంటి విలువలను ప్రతిష్ఠించిన అంబేద్కర్ ఆశయాలు నేటికీ మార్గదర్శకాలని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం మాత్రమే కాకుండా, వాటి పరిరక్షణకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని నాయకులు సూచించారు. ముఖ్యంగా యువత అంబేద్కర్ జీవిత చరిత్రను అధ్యయనం చేసి, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14న జరిగే జయంతి సందర్భంగా ప్రతి గ్రామం, పట్టణంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం ద్వారా అంబేద్కర్ ఆలోచనలను విస్తృతంగా వ్యాప్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి నాగులు, కట్ట బాబు, మోద యాదగిరి, వంగేటి రాజమౌళి, మాజీ జడ్పీటీసీ ఓరాం సమ్మయ్య, సారంగపాణి, బుజుగుండ్ల అనిల్, సదువాల లోకేష్, సతీష్, రాముండ్ల శేఖర్ బాబు, రాకేష్, పాడుగుల రవీందర్, వరకుటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుద్ది: మంత్రి సీతక్క ఫైర్



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న అవినీతి ఆరోపణలపై రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు అందించిన సెల్‌ఫోన్ల కొనుగోలులో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పథకాలపై ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుతుంది అంటూ ఘాటుగా హెచ్చరించారు. ములుగులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీ టీచర్ల కోసం ఒక్కో సెల్‌ఫోన్‌ను రూ.11,650కే కొనుగోలు చేశామని, కానీ కొందరు రూ.14 వేలకు కొన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై వస్తున్న ఆరోపణలకు ఆధారాలుంటే చూపించాలని సవాల్ విసిరారు. తాను ఎక్కడా అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన మేడారం జాతర పనుల్లోనూ అవినీతి జరిగిందన్న ఆరోపణలపై స్పందిస్తూ.. అవసరమైతే దీనిపై సీబీఐ విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ నేతలు తనను ప్రలోభాలకు గురిచేయాలని చూసినా లొంగలేదని గుర్తుచేశారు. ఎన్నికల్లో తనను ఓడించడానికి వందల కోట్లు ఖర్చుపెట్టి తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. మరోవైపు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఇటీవల మంత్రి సీతక్క శాఖలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన 'పోషణ్ అభియాన్' కింద 38,130 స్మార్ట్‌ఫోన్ల కొనుగోలుకు రూ.54.19 కోట్లతో టెండర్లు పిలిచారని తెలిపారు. టెండర్‌లో 5జీ ఫోన్లు అని పేర్కొని, 4జీ మోడల్ (శాంసంగ్ ఏ06) ఫోన్లను పంపిణీ చేశారని ఆరోపించారు. ఈ ఫోన్‌కు, ప్రభుత్వం టెండర్‌లో రూ.14,215 చెల్లించేలా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ఈ లెక్కన మొత్తం కొనుగోళ్ల విలువ రూ.24 కోట్లు మాత్రమే ఉండాల్సి ఉండగా, అదనంగా చెల్లించి సుమారు రూ.30 కోట్ల అవినీతికి పాల్పడ్డారని క్రిశాంక్ ఆరోపించారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి.

# వేగం కన్నా ప్రాణం ముఖ్యం : డీజీపీ బి. శివధర్ రెడ్డి

**రామగుండంలో నూతన పోలీస్ నివాస భవనాల ప్రారంభం**



**రామగుండం, 12 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

"వేగం కన్నా ప్రాణం ముఖ్యం" అని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేపట్టిన "అరైవ్... అలైవ్" కార్యక్రమాన్ని ఉద్యమంగా కొనసాగించాలని ఆయన సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించిన డీజీపీకి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ప్రస్తుతం ఒక సామాజిక సమస్యగా మారాయని, వాటిపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే "అరైవ్... అలైవ్" కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని, డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై ప్రత్యేక శిక్షణలు నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం ప్రాణాంతకమని హెచ్చరించారు. అలాగే, నేరాలు సాంకేతికతతో కొత్త రూపం దాల్చుతున్నాయని, సైబర్ నేరాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో కూడా అవగాహన పెంచాలని డీజీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఐబీ కాలనీలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.12.29 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పోలీస్ క్వార్టర్స్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ నిర్మాణంలో ఒక ఏసీపీ హౌస్, రెండు ఆర్ఐ క్వార్టర్స్, నాలుగు ఆర్ఎస్ఐ క్వార్టర్స్, 12 ఏఆర్ఎస్ఐ క్వార్టర్స్‌తో పాటు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లకు నివాస గృహాలు నిర్మించారు. పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ భవనాలను నిర్మించినట్లు తెలిపారు. ఈ ఆధునిక నివాసాలు పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని డీజీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్-× ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, టీజీపీఐసీఎస్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 22 వరకు భగభగే..

**తెలంగాణకు వాతావరణ శాఖ హెచ్చరిక**





**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోందని, రానున్న పది రోజుల పాటు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏప్రిల్ 22వ తేదీ వరకు పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ముఖ్యంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు చేరవచ్చని అంచనా వేసింది. గత వారం రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. సాధారణం కంటే 2 డిగ్రీలు అధికంగా నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రతకు తోడు వేడి, ఉక్కపోత అధికంగా ఉండటంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం నాటికే రాష్ట్రంలోని 27 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కును దాటడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నల్గొండ జిల్లా ఘనపూర్‌లో అత్యధికంగా 41.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆకాశంలో మేఘాలు కనిపించినా వాతావరణంలో చల్లదనం ఉండదని, వేడిగాలులు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. రాజధాని హైదరాబాద్‌లోనూ రానున్న రోజుల్లో 40 నుంచి 41 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు చేసింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని హితవు పలికింది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, చిన్నారుల విషయంలో మరింత జాగ్రత్త అవసరమని సూచించింది. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే వడదెబ్బ తగలకుండా తలపాగా, గొడుగు వంటివి వాడాలని, తరచూ నీరు, ద్రవ పదార్థాలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల..

**అమ్మాయిలదే హవా!**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

లక్షలాది మంది విద్యార్థుల ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు-2026 విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంబంధాల సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఫలితాల్లో ఇంటర్ ఫస్టియర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్‌లో 70.58 శాతం మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో అమ్మాయిలే పైచేయి సాధించి తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,495 పరీక్షా కేంద్రాల్లో సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. అనంతరం మార్చి 15 నుంచి ఏప్రిల్ 1వ తేదీ మధ్య 20 కేంద్రాల్లో సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను రికార్డు సమయంలో పూర్తి చేసి, వేగంగా ఫలితాలను సిద్ధం చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా తెలుసుకునేందుకు ఇంటర్ బోర్డు పలు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. అధికారిక వెబ్‌సైట్లయిన `tgbie.cgg.gov.in`, `results.cgg.gov.inలను సందర్శించి, తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది ప్రత్యేకంగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే సౌకర్యాన్ని కల్పించారు. -8096958096- నంబర్‌కు వాట్సాప్‌లో 'ఌ' అని మెసేజ్ పంపి, సూచనలను అనుసరించి హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేస్తే వెంటనే ఫలితాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అక్కడే మార్కుల షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే వీలుంది. వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నారు. వీటి ఫలితాలను కూడా అదే నెల చివరికల్లా ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

# బటన్ నొక్కితే కారు నంబర్ ప్లేట్ చేంజ్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకునేందుకు ఓ కారు యజమాని వేసిన హైటెక్ ప్లాన్ బెడిసికొట్టింది. బటన్ నొక్కితే చాలు, క్షణాల్లో నంబర్ ప్లేట్ మారిపోయేలా ఏర్పాటు చేసుకున్న అతడి ప్లాన్‌ను జూబ్లీహిల్స్‌లో పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు బట్టబయలు చేశాయి. శనివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన పోలీసులనే ఆశ్చర్యానికి గురిచేసింది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 1 వద్ద పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన ఓ బీఎండబ్ల్యూ కారును పోలీసులు ఆపారు. ఆ కారును నడుపుతున్న వ్యక్తి మద్యం సేవించినట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షలో నిర్ధారణ అయ్యింది. అయితే, వాహనదారుడు వివరాలు చెప్పడానికి నిరాకరించడంతో ఓ కానిస్టేబుల్ కారును పక్కకు తీసేందుకు లోపలికి వెళ్లారు. ఆ సమయంలో స్టీరింగ్ పక్కన ఉన్న ఓ బటన్‌ను పొరపాటున నొక్కడంతో అసలు గుట్టు రట్టయింది. కారు ముందు భాగంలో ఉన్న నంబర్ ప్లేట్ ఒక్కసారిగా తిరగడంతో పోలీసులు అవాక్కయ్యారు. తనిఖీ చేయగా, కారు ముందు వైపు ఢిల్లీ రిజిస్ట్రేషన్‌తో 'ఌా 6 జవీ 7079' అని, వెనుక వైపు తెలంగాణ రిజిస్ట్రేషన్‌తో 'ఁా 9 ఖీు 9999' నంబర్ ఉన్నట్లు గుర్తించారు. ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్ వంటి సమయాల్లో సీసీటీవీ కెమెరాల నుంచి, చలాన్ల నుంచి తప్పించుకోవడానికే ఈ టెక్నాలజీని వాడినట్లు గౌతమ్ విచారణలో అంగీకరించాడు. దీంతో పోలీసులు వెంటనే కారును సీజ్ చేశారు. వాహనదారుడిపై డ్రంకెన్ డ్రైవ్‌తో పాటు ఫోర్జరీ, మోసం కింద క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ ఫ్లిప్పింగ్ నంబర్ ప్లేట్ టెక్నాలజీని అతనికి ఎవరు అమర్చారనే కోణంలోనూ దర్యాప్తు జరుపుతున్నారు.



# ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ మెరుపులు.. ఓ మోస్తరు స్కోరుకు పరిమితమైన లక్నో



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో ఇన్నింగ్స్ ముగిసింది. గుజరాత్ బౌలర్ల క్రమశిక్షణాయుతమైన బౌలింగ్, ముఖ్యంగా పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ (4/28) నిప్పులు చెరిగే స్పెల్‌తో లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు మాత్రమే చేయగలిగింది. లక్నో బ్యాటర్లలో ఎవరూ భారీ స్కోరు సాధించలేకపోయారు. ఎయిడెన్ మార్క్రమ్ (30) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. గుజరాత్ విజయానికి 165 పరుగులు అవసరం.లక్నోలోని ఏకనా స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. మిచెల్ మార్ష్ (11) మెరుపులు మెరిపించినా, రెండో ఓవర్‌లోనే ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రిషభ్ పంత్ (18) కూడా దూకుడుగా ఆడి పెవిలియన్ చేరాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి లక్నో 2 వికెట్ల నష్టానికి 60 పరుగులు చేసింది. పవర్‌ప్లేలో దూకుడు కనబరిచినప్పటికీ, ఆ తర్వాత గుజరాత్ బౌలర్లు పట్టు బిగించారు.ప్రసిద్ధ్ కృష్ణ తన స్పెల్‌తో లక్నో మిడిలార్డర్ పతనాన్ని శాసించాడు. కీలక బ్యాటర్లు ఎయిడెన్ మార్క్రమ్, ఆయుష్ బదోని (9), నికోలస్ పూరన్ (19), ముకుల్ చౌదరి (18)లను పెవిలియన్‌కు పంపి కోలుకోలేని దెబ్బ తీశాడు. అబ్దుల్ సమద్ (18) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. మహమ్మద్ సిరాజ్ (1/19) అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసి ఒత్తిడి పెంచగా, అశోక్ శర్మ రెండు వికెట్లు పడగొట్టాడు. అయితే, కగిసో రబాడ 4 ఓవర్లలో 54 పరుగులు ఇచ్చి ఖరీదైన బౌలర్‌గా నిలిచాడు. చివర్లో జార్జ్ లిండే (16), మహమ్మద్ షమీ (12 నాటౌట్) కొన్ని విలువైన పరుగులు జోడించడంతో లక్నో స్కోరు 160 దాటింది. మొత్తం మీద, గుజరాత్ బౌలర్లు అద్భుతంగా రాణించి లక్నోను ఓ మోస్తరు స్కోరుకే కట్టడి చేశారు.

# ఆర్సీబీతో మ్యాచ్... సొంతగడ్డపై టాస్ గెలిచిన ముంబై

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ గెలిచింది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్య ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఆర్సీబీ మొదట బ్యాటింగ్ చేయనుంది. టాస్ గెలిచిన అనంతరం హార్దిక్ పాండ్య మాట్లాడుతూ.. "పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. ఈ మైదానంలో ఛేజింగ్ చేయడం ఎప్పుడూ మంచిది. ముందుగా లక్ష్యం తెలిస్తే దాన్ని ఛేదించడం సులభం అవుతుంది" అని తెలిపాడు.
మరోవైపు ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ మాట్లాడుతూ.. తాము టాస్ గెలిచినా ఫీల్డింగ్ ఎంచుకునేవాళ్లమని, అయితే టాస్ పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని అన్నాడు. గత మ్యాచ్‌లో 200 పరుగులు చేయడం తమకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తోందని పేర్కొన్నాడు.ఈ మ్యాచ్ కోసం ముంబై ఇండియన్స్ తమ తుది జట్టులో రెండు మార్పులు చేసింది. ఘజన్‌ఫర్, దీపక్ చాహర్ స్థానంలో మిచెల్ శాంట్నర్, మయాంక్ మార్కండేలను తీసుకుంది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో జాకబ్ డఫీకి అవకాశం కల్పించింది.

రెండు జట్ల వివరాలు:

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్ (కెప్టెన్), టిమ్ డేవిడ్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, జాకబ్ డఫీ, సుయాశ్ శర్మ.

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్లు: జాకబ్ బెథెల్, వెంకటేశ్ అయ్యర్, రసిఖ్ దార్, స్వప్నిల్ సింగ్, మంగేష్ యాదవ్.

ముంబై ఇండియన్స్: ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య (కెప్టెన్), నమన్ ధీర్, మిచెల్ శాంట్నర్, శార్దూల్ ఠాకూర్, ట్రెంట్ బౌల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా, మయాంక్ మార్కండే.

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్లు: షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్, అశ్వని కుమార్, కార్బిన్ బాష్, రఘు శర్మ, రాజ్ బావా.



# బట్లర్ బాదుడు, గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్... గుజరాత్ టైటాన్స్ ఈజీ విన్



ఐపీఎల్ 2026లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. జోస్ బట్లర్ (60), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (56) అర్ధసెంచరీలతో చెలరేగడంతో, 165 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ సునాయాసంగా ఛేదించింది.లక్నోలోని ఏకనా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో లక్ష్య ఛేదనకు దిగిన గుజరాత్‌కు ఆదిలోనే సాయి సుదర్శన్ (15) వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జోస్ బట్లర్, గిల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. బట్లర్ కేవలం 37 బంతుల్లో 11 ఫోర్లతో 60 పరుగులు చేసి లక్నో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరోవైపు గిల్ 40 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 56 పరుగులు చేసి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 84 పరుగులు జోడించి జట్టు విజయాన్ని ఖరారు చేశారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (21ి), రాహుల్ తెవాటియా (10ి) లాంఛనాన్ని పూర్తి చేయడంతో, గుజరాత్ 18.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. గుజరాత్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు లక్నో బ్యాటర్లు తడబడ్డారు. ఐడెన్ మార్క్రమ్ (30) టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగతా బ్యాటర్లు ఎవరూ పెద్ద స్కోరు చేయలేకపోయారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లతో లక్నో పతనాన్ని శాసించాడు.

# ఐపీఎల్‌లో శుభ్‌మన్ గిల్ అరుదైన ఘనత

గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించాడు. ఈ టోర్నీలో 4,000 పరుగులు పూర్తి చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా ఘనత సాధించాడు. ఆదివారం లక్నోలోని ఏకనా క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో ఈ మైలురాయిని అందుకున్నాడు. గిల్ వయసు 26 ఏళ్లు.ఈ మ్యాచ్‌లో 25 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద గిల్ ఈ ఫీట్‌ను చేరుకున్నాడు. తన 118వ ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించి, ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 4,000 పరుగులు చేసిన రెండో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో కేఎల్ రాహుల్ (105 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా చూస్తే క్రిస్ గేల్ (112), డేవిడ్ వార్నర్ (114), జోస్ బట్లర్ (116) మాత్రమే గిల్ కంటే వేగంగా ఈ మార్కును దాటారు.2018లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఐపీఎల్ ప్రయాణాన్ని ప్రారంభించిన గిల్, ఆ జట్టుకు నాలుగు సీజన్లు ప్రాతినిధ్యం వహించాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌కు మారడం అతని కెరీర్‌కు కీలక మలుపుగా మారింది. అప్పటి నుంచి గుజరాత్ తరఫున 63 మ్యాచ్‌లలో 2,580 పరుగులకు పైగా సాధించాడు. 2022 సీజన్ నుంచి ఇప్పటివరకు ఐపీఎల్‌లో గిల్ కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్ మరెవరూ లేకపోవడం గమనార్హం.ఇప్పటివరకు తన ఐపీఎల్ కెరీర్‌లో గిల్ 27 అర్ధ సెంచరీలు, 4 సెంచరీలు నమోదు చేయగా, వాటిలో 17 అర్ధ సెంచరీలు, నాలుగు సెంచరీలు గుజరాత్ టైటాన్స్ తరఫునే చేయడం విశేషం. ఇదే సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ తరఫున 2,500 పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా కూడా గిల్ నిలిచాడు.






# 'జన నాయగన్' లీక్.. మాకేం సంబంధం లేదన్న సెన్సార్ బోర్డ్

దళపతి విజయ్ నటిస్తున్న 'జన నాయగన్' సినిమా లీకేజీ వ్యవహారంలో తమ ప్రమేయం ఉందంటూ వస్తున్న ఆరోపణలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) ఖండించింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అవాస్తవమని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) మహారాష్ట్ర అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా సీబీఎఫ్‌సీ ఒక ప్రకటన విడుదల చేసింది.'జన నాయగన్' సినిమా డిజిటల్ సినిమా ప్యాకేజీ (డీసీపీ)ని మార్చి 17నే ముంబైలో నిర్మాతలకు అప్పగించామని, అప్పటి నుంచి అది వారి వద్దే ఉందని సీబీఎఫ్‌సీ తెలిపింది. సినిమా కంటెంట్ పాస్‌వర్డ్ ప్రొటెక్టెడ్ అని, దానికి సంబంధించిన కీ డెలివరీ మెసేజ్ (కేడీఎం) కేవలం నిర్మాత వద్ద మాత్రమే ఉంటుందని వివరించింది. ఆ కీ లేకుండా సినిమాను చూడటం గానీ, యాక్సెస్ చేయడం గానీ సాధ్యం కాదని పేర్కొంది.ఇటీవల 'జన నాయగన్' సినిమాకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలు ఆన్‌లైన్‌లో లీక్ కావడం తీవ్ర దుమారం రేపింది. కొంత కాలంగా సెన్సార్ బోర్డుతో ఉన్న విభేదాల కారణంగా ఈ సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే లీకేజీ వెనుక సీబీఎఫ్‌సీ హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పైరసీ ఘటనను రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, రిషబ్ శెట్టి, విజయ్ దేవరకొండ వంటి పలువురు సినీ ప్రముఖులు తీవ్రంగా ఖండించారు. విజయ్‌కు, చిత్ర బృందానికి తమ మద్దతు ప్రకటించారు. మరోవైపు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. లీకైన కంటెంట్‌ను చూడటం, షేర్ చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించింది. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి ఏ మాధ్యమంలోనూ ఈ క్లిప్స్‌ను సర్క్యులేట్ చేయవద్దని కోరింది.



# దివికేగిన లెజెండరీ గాయని ఆశా భోంస్లే

భారతీయ సంగీత ప్రపంచంలో ఓ శకం ముగిసింది. సుప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే ఇక లేరు. తీవ్ర అస్వస్థతతో శనివారం ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆశా భోంస్లే.. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. శనివారం తీవ్రమైన నీరసం, ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు ఐసీయూకి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె మరణ వార్తను కుమారుడు ఆనంద్ భోంస్లే, మనవరాలు జానై భోంస్లే ధృవీకరించారు.ఆమె పార్థివ దేహాన్ని సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అభిమానుల సందర్శనార్థం ఆమె నివాసంలో ఉంచనున్నారు. అనంతరం, సాయంత్రం 4 గంటలకు ముంబైలోని శివాజీ పార్కులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దిగ్గజ గాయని లతా మంగేష్కర్ కు ఆశా భోంస్లే స్వయానా సోదరి. బ్రిటీష్ ఇండియాలోని సాంగ్లీ స్టేట్ లో 1933 సెప్టెంబర్ 8న జన్మించారు. 1943లో ఆమె తన సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో 20కి పైగా భాషల్లో 12,000కు పైగా పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (2011)లో స్థానం సంపాదించారు. తెలుగులో కూడా ఆమె పాడిన ఎన్నో పాటలు విశేష ప్రజాదరణ పొందాయి. ఆమె మరణం భారత సంగీత ప్రపంచానికి తీరని లోటు.

## ఆశా భోంస్లే కేవలం ఒక గాయని కాదు... ఒక శకానికి గుండె చప్పుడు: రామ్ గోపాల్ వర్మ ఎమోషనల్ ట్వీట్

ప్రముఖ గాయని, లెజెండ్ ఆశా భోంస్లే మృతి పట్ల ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆమె కేవలం ఒక గాయని మాత్రమే కాదని, ఒక శకానికి గుండెచప్పుడు వంటి వారని అభివర్ణించారు. ఆశాజీతో తనకున్న అనుబంధాన్ని, ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ వర్మ నివాళులర్పించారు."ఈరోజు నా ఆల్ టైమ్ ఫేవరెట్ సింగర్, లెజెండరీ ఆశా భోంస్లే గారి మరణ వార్త విని తీవ్రంగా చలించిపోయాను. ఆమె గురించి ఆలోచిస్తుంటే ఎన్నో జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి. 'రంగీలా' సినిమాకు ఏఆర్ రెహమాన్ అద్భుతమైన సంగీతం అందించినా, ఆ పాటలకు అమరత్వాన్ని, యవ్వనపు ఉత్సాహాన్ని ఇచ్చింది కేవలం ఆశా గారి గొంతు మాత్రమే. "రంగీలా రే" కేవలం ఒక పాట కాదు, బాలీవుడ్‌ను కుదిపేసిన ఒక ఉరుములాంటిది. ముంబై వీధుల్లో ఊర్మిళా మటోండ్కర్ ఎలక్ట్రిఫైయింగ్ స్టెప్పులకు, ఆశా గారి కొంటెతనం, ఉత్సాహం నిండిన గానం తోడై వెండితెరపై అద్భుతమైన మ్యాజిక్ సృష్టించాయి.ఆమె స్టూడియోలోకి అడుగుపెట్టే తీరే వేరు. ఒక మహారాణిలా వచ్చినా, రెహమాన్ లాంటి కొత్త తరం సంగీత దర్శకుడితో పనిచేస్తున్నప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవాలనే చిన్నపిల్లల కుతూహలంతో ఉండేవారు. ఒకే టేక్‌లో, చిన్న చిన్న మార్పులతో ఆమె పాడే విధానం ఓ ప్రభంజనంలా ఉండేది.యాదృశ్చికంగా, ఈరోజే నా సినిమా 'కంపెనీ'లోని 'ఖల్లాస్' పాట విడుదలై 24 ఏళ్లు పూర్తయింది. ఇషా కొప్పికర్‌పై చిత్రీకరించిన ఆ హై ఓల్టేజ్ ఐటమ్ సాంగ్, ఆశా గారి పవర్‌ఫుల్ వాయిస్ వల్లే ఒక ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది. ఆ పాట ఇప్పటికీ అదే శక్తితో వినిపిస్తుంది.ఆశా గారు కేవలం ఒక గాయని కాదు, ఆమె ఒక తరం మొత్తానికి గుండెచప్పుడు. శాస్త్రీయ సంగీతం నుంచి ఆధునిక బీట్స్ వరకు, ఎన్నో భాషల్లో, ఎన్నో భావోద్వేగాలను తన గొంతులో పలికించారు. మనుషుల అన్ని రకాల భావాలను ఆమెలా పండించిన వారు మరొకరు లేరు. మీరు మరో లోకానికి వెళ్లి ఉండొచ్చు ఆశా జీ, కానీ మీ సంగీతం ఇక్కడ శాశ్వతంగా ఉంటుంది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి" అంటూ వర్మ ఎమోషనల్ ట్వీట్ చేశారు.







# 'శివాజీ సృష్టించిన చీర'.. మీడియాపై అనసూయ సెటైర్.. మళ్లీ రాజుకున్న వివాదం

నటుడు శివాజీ, యాంకర్ అనసూయ భరద్వాజ్ మధ్య కొద్దిరోజులుగా సద్దుమణిగినట్లు కనిపించిన వస్త్రధారణ వివాదం మళ్లీ రాజుకుంది. అనసూయ తాజాగా చీరకట్టులో కనిపించడంపై ఓ మీడియా సంస్థ పెట్టిన క్యాప్షన్‌కు ఆమె ఇచ్చిన ఘాటు సమాధానం ఈ వివాదాన్ని మళ్లీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మార్చింది. తనదైన శైలిలో వ్యంగ్యంగా స్పందిస్తూ అనసూయ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.

**అసలేం జరిగిందంటే..!**

ఇటీవల అనసూయ తన భర్తతో కలిసి సాంప్రదాయబద్ధంగా పట్టుచీరలో ఉన్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియోను ఓ న్యూస్ ఛానల్ తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేస్తూ, "శివాజీ దెబ్బతో పట్టుచీరలో తిరుగుతున్న అనసూయ" అంటూ ఓ క్యాప్షన్ జోడించింది. ఈ పోస్ట్ అనసూయ దృష్టికి వెళ్లడంతో ఆమె తీవ్రంగా స్పందించారు.ఆ మీడియా కథనాన్ని ఉద్దేశిస్తూ అనసూయ వ్యంగ్యంగా బదులిచ్చారు. "తప్పు తప్పు.. 'శివాజీ సృష్టించిన చీర అనే వస్త్రాన్ని ధరించి తిరుగుతున్న అనసూయ' అని కదా హెడ్డింగ్ ఉండాలి. ఎందుకంటే అంతకుముందు మేమంతా అసలు చీరలే కట్టుకోలేదు" అంటూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు. ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే ఆమె కామెంట్ సెక్షన్‌ను లాక్ చేశారు. దీంతో నెటిజన్లు స్పందించే అవకాశం లేకుండా పోయింది.

**వివాదానికి నేపథ్యం ఇదే..!**

కొన్ని వారాల క్రితం 'దండోరా' అనే ఈవెంట్‌లో నటుడు శివాజీ మాట్లాడుతూ.. మహిళల వస్త్రధారణపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మహిళలు నిండుగా దుస్తులు ధరించినప్పుడే అందంగా ఉంటారని, శరీరం కనిపించేలా బట్టలు వేసుకోవడం సరికాదని అన్నారు. అలాంటి వారిని చూసి బయటకు నవ్వినా, లోపల మాత్రం విమర్శిస్తారని చెప్పడం తీవ్ర దుమారం రేపింది. ఆ సమయంలో శివాజీ వ్యాఖ్యలపై అనసూయ తీవ్రంగా స్పందించారు. మహిళలు ఎలాంటి దుస్తులు వేసుకోవాలో చెప్పడానికి మీరెవరని ప్రశ్నించారు. సమస్య దుస్తుల్లో లేదని, పురుషుల ఆలోచనా విధానంలో ఉందని ఘాటుగా బదులిచ్చారు. ఈ విషయంలో అనసూయకు పలువురు సినీ ప్రముఖులు, మహిళా సంఘాల నుంచి మద్దతు లభించింది. కొద్దిరోజులుగా ఈ వివాదం సద్దుమణిగినా, తాజాగా అనసూయ ఇచ్చిన కౌంటర్‌తో మళ్లీ వార్తల్లో నిలిచింది.